


పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 09 జనవరి, 2025 | పేజీలు : 6


# సాగర్‌లో సర్వం... ఆక్రమణల పర్వం...

### ఎన్‌ఎస్‌పి విలువైన భూములు గుటకాయ స్వాహా!

### ఖాళీ జాగా కనిపిస్తే ఖతం...

### పట్టించుకునే నాథుడు లేడు....



**ప్రజాపక్షం/నందికొండ:** సాగర్‌లో సర్వం అక్రమ ఆక్ర మణల పర్వం కొనసాగుతుంది నందికొండ మున్సిపాలిటీ స్థానిక హిల్ కాలనీలో అక్రమార్కులు ప్రభుత్వ ఖాళీ జాగా కనిపిస్తే ఖతం చేస్తున్న వైనం ఎన్ఎస్ పి ప్రభుత్వ భూముల విషయంలో నిత్యం చోటు చేసుకుంటుంది. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రతి భూమిని ఆక్రమణదారులు స్వాహా చేయటంతో ఇక భూమి లే క వారి కళ్ళు ఏకంగా పాత ఎన్‌ఎస్‌పి ప్రభుత్వ కార్యాలయాలు, ఈ కోవలోకి వచ్చే కెనాల్స్ క్యాంపస్ లో ఉన్న ఎన్ఎస్ పి గృహాన్ని గతంలో సంఘమిత్ర కోఆపరేటివ్ స్టోర్స్ కు కేటాయించారు ఆ స్టోర్ మూసివేయడంతో అది కాస్తా అక్రమార్కుల కన్ను పడటం వెంటనే దాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకోవడం చక చక జరిగిపోయాయి.ఇలా రోజు రోజుకు ఎన్ ఎస్ పి ప్రభుత్వ ఖాళీస్థలాలు, గృహాలు,కార్యాలయాలు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి, ఆక్రమణదారులు కనిపించిన ప్రతీ ప్రభుత్వ ఆస్తిని దర్జాగా కబ్జాచేస్తూ, ఆ తర్వాత అమ్మకానికి పెట్టి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు.గతంలో ఇలాంటి ఆక్రమణలపై ప్రజాపక్షం" దిన పత్రిక లో ప్రత్యేక కథనం రావడంతో సంబంధిత ఎన్ఎస్ పి అధికారులు ఆయా భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. అయితే ఆక్రమణదారులు అంతటితో ఆగకుండా అధికారుల అండ ,పాలకుల దండ ఉంటే చాలు "ఆక్రమణకు కాదేది అనర్హం" అన్నట్లుగా ప్రభుత్వ ఆస్తులను దర్జాగా కబ్జా చేసేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఖాళీ స్థలాలకు రక్షణ కల్పించాల్సిన సంబంధిత శాఖల అధికారులే యథేచ్ఛగా అన్యాక్రాంత అక్రమణదారులకు అండగా ఉంటున్నారంటూ విమర్శలకు తావిస్తోంది. వీరికి సంబంధితశాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. నందికొండ మున్సిపాలిటీగా ఏర్పడిన తరువా త అన్యాక్రాంత ఆక్రమణలు అనేవి ఎక్కువైపోయాయి గతంలో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం స్థానికంగా ఉన్నప్పుడు ఈ ఖాళీ స్థలాలు నిత్యం ఎన్ఎస్ పి చీఫ్ ఇంజనీర్ పర్యవేక్షణలో ఉండేవి అప్పుడు ఎవరు వీటి ఛాయలకు వచ్చేవారు కాదు ఎప్పుడైతే ఈ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం మొత్తం సిబ్బంది తో సహా వేరే చోటికి తరలించడం జరిగిందో ఆతర్వాత వెంటనే నందికొండ మున్సిపాలిటీగా ఏర్పడటం జరిగింది అప్పటినుండి ఆక్రమణదారులు ఎక్కువైపోయారు.గత ప్రభుత్వం 58,59 జీవో ప్రకారం ఉచితంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టిందో, ఎప్పుడైతే సొంతింటి కలను ప్రభుత్వం నిజం చేస్తుందని తెలుసుకున్న ఆక్రమణదారులు, అప్పటినుండి ప్రభుత్వ ఖాళీ స్థలాలను దేనిని వదలకుండా ఆక్రమించుకోవడం ఎక్కువైపోయాయి. ఇన్ని అన్యాక్రాంత ఆక్రమణలు జరుగుతున్నా కానీ అధికారుల నిర్లక్ష్యం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమనేది స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించిఇలాంటి ఆక్రమణదారులపై సంబంధిత అధికారులు చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.




# కష్టాల సాగు

### పూర్తికానీ రుణమాఫీ

### అందని రైతు భరోసా

### ఆందోళనలో రైతులు

**రైతులను రాజులను చేస్తామని... వ్యవసాయం దండుగ కాదు పండుగలా చేస్తామంటూ పాలకులు పదే పదే చెబుతున్నా వారికి మాత్రం సాగు కష్టాలు తప్పడం లేదు. పంట సాగుకు పెట్టుబడికి చేతిలో చిల్లిగవ్వ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం... మరో వైపు గత రెండు సీజన్లుగా రైతు భరోసా అందకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.**

ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:

## స్టడీ టూర్‌కు దామెర భీమనపల్లి పాఠశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల దామెర భీమన్నపల్లి విద్యార్థిని విద్యార్థులు ,ఉపాధ్యాయులు స్టడీ టూర్ (విద్యా వైజ్ఞానిక యా)లో భాగంగా బుధవారం రామోజీ ఫిలిం సిటీకి వెళ్లారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్ మాట్లాడుతూ... రామోజీ ఫిలిం సిటీ అనేది ఒక అద్భుత కళా ఖండం అనీ,అన్ని రకాల ఎలిమెంట్స్ ఉన్నాయని, ము ఖ్యంగా సినిమా మేకింగ్, లేజర్ షో, స్టంట్,బాహుబలి సెట్టింగ్ పిల్లలకు ఆకట్టుకున్నాయి అని అన్నారు.ఈ స్టడీ టూర్ లో ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్ ఉపాధ్యాయులు వై. మంజులత,కొండ శ్రీనివాస్, మీనా, అమీనా ఉన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన పున్న కైలాస్ నేత

**ప్రజాపక్షం /మునుగోడు:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత బుధవారం హైదరాబాదులో అధ్యక్షుడు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



## యాదగిరిగుట్ట ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతి కూపంలో కూరుకుపోతుంది. ఇక్కడ అధికారులు యదేచ్ఛగా నిబంధనను అతిక్రమిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నారు. ఈ మేరకు ఆలేరు మండలం కొలనుపాకలో నిబంధనలకు విరుద్ధంగా సుమారు 150 ప్లాట్లు ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గోపి రిజిస్ట్రేషన్ చేశారు. ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు ఉమ్మడి జిల్లా రిజిస్టర్ రవి విచారణ చేపట్టి నిర్ధారించి బుధవారం గోపిని సస్పెన్షన్ చేస్తున్నట్లు ప్రకటించారు. యాదగిరిగుట్ట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతికి పాల్పడుతున్న సంఘటనలు గతంలో కూడా వెలుగు చూశాయి. ప్రభుత్వం ఇక్కడ కార్యాలయం పై ఎంతగా దృష్టి సారించిన అవినీతికి అంతులేకుండాపోతోంది. ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వినియోగదారులను నానా రకాల కొర్రీలు పెట్టి డబ్బులు దండుకోవడానికి ఇక్కడ అధికారులు డాక్యుమెంటు రైటర్లు, ప్రత్యేకంగా నియమించుకున్న వ్యక్తిగత సహాయకుల సహకారంతో ప్రయత్నిస్తుం టారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని అనధికార లే అవుట్‌లో నిబంధనలకు విరుద్ధంగా 150 ప్లాట్లు సబ్ రిజిస్టార్ రిజిస్ట్రేషన్లపై అందిన ఫిర్యా దు మేరకు యాదగిరిగుట్ట సబ్ రిజిస్టార్‌ను జిల్లా రిజిస్టర్ సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళితే ఆలేరు మండలం కొలనుపాక రెవెన్యూ సర్వేనెంబర్ 472ఈ 3/1లో 2.14 ఎకరాలు, 473ఈ3 లో 5.13 ఎకరాలతో కలిపి 7.27 ఎకరాలను ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో గత ఏడాది డిసెంబరు 17న రాజేంద్రప్రసాద్ శర్మ అనే వ్యక్తి చల్ల అంజన్ ప్రసాద్‌కు అట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. చల్ల అంజన్ ప్రసాద్ కొనుగోలు చేసిన భూమిని గత నెల 20వ తేదిన ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో 7.27 ఎకరాలను నాలా కన్వర్షన్ చేసుకున్నాడు. అనంతరం నాల కన్వర్షన్ ఉత్తర్వుల ద్వారా యాదగిరిగుట్ట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గత నెల తేది 20 నుంచి 23 వరకు సుమారు 150 డాక్యుమెంట్లు ప్లాట్‌గా ఇన్చార్జి సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేశాడు. కాగా డీటిసిపి అనుమతులు లేకుండా అనధికార లేఆవుట్‌లో 150 డాక్యుమెంట్లు ప్లాటుగా చేశారని ఈ భూమితో సంబంధం ఉన్న మరో వ్యక్తి జనవరి 7న తీన్మార్ మల్లన్న దృష్టికి తెచ్చాడు. స్పందించిన ఎమ్మెల్సీ అదే రోజున స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమీషనర్ బుద్ధ జ్యోతి ప్రకాష్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు పై స్పందించిన కమిషనర్ వెంటనే విచారణకు ఆదేశించగా అనధికార లే ఆవుట్ లో 150 డాక్యుమెంట్లు ప్లాట్లుగా యాదగిరిగుట్ట సబ్ రిజిస్టార్ రిజిస్ట్రేషన్ చేసినట్లుగా విచారణలో తేలింది. దీంతో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి మధుసూదన్ రెడ్డి ప్రొసీడింగ్ నెంబర్ G/11/2025 ద్వారా యాదగిరిగుట్ట సబ్ రిజిస్టర్ గోపిని సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు.




# బహుదొడ్డి రామారావు జీవితం ఆదర్శం

**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బహుదొడ్డి రామారావు జీవితం నేటితరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముల్కలపల్లి రాములు అన్నారు. బుధవారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో రామారావు 21వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు, ఎం.ముత్యాలు, వట్టెపు సైదులు, చందా చంద్రయ్య, రేఖ లింగయ్య, రావులపెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, శంభయ్య పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వినతి



**ప్రజాపక్షం/మునగాల:** ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ అన్నారు. బుధవారం మునగాల తహసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను గతంలో ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన మిగిలిన ఖాళీ స్థలాలను గుర్తించి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అద్దె ఇళ్లలో ఉంటున్న ప్రజలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారిని న్యాయం చేయాలన్నారు. గతంలో లబ్ధిపొందిన వారికి ఇవ్వకుండా కొత్తగా ఉండి పేదలుగా ఉన్న వారిని గుర్తించి ఇవ్వాలన్నారు.

# ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌కు సన్మానం

**ప్రజాపక్షం/మునగాల:** మునగాల మండలంలో గంజాయి, దొంగతనాలు రోజు రోజుకు పెరిగిపోతున్న తరుణంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ చాకచక్యంగా వ్యవహరించడంతో మునగాల మండల నాయకులు శభాష్ ఎస్ఐ పలువురు ప్రశంశలు కురిపిస్తున్నారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పందిరి నాగిరెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మునగాలకు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, యువకులలో, విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని గంజాయి నిర్మూలనకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గంధం సైదులు, ఎస్ఎస్‌రావు తదితరులున్నారు.



# ఫిబ్రవరి 7న లక్ష డప్పులు: వేల గొంతుల సభ



**ప్రజాపక్షం/మునగాల:** ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల సభను విజయవంతం చేయాలని కళకారుల రాష్ట్ర నాయకులు, ప్రజాయుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న మాదిగలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంతో పాటు బరాఖత్‌గూడెం గ్రామంలో లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎబిసిడి వర్గీకరణ కోసం ఆయన ఆశలు నేరవేర్చేందుకు మాదిగలంతా ఐక్యంగా పోరాడాలన్నారు.ఎంఎస్‌ఎఫ్ ఉమ్మడి నల్గొండ అధ్యక్షులు కందుకూరు సోమన్నమాదిగ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, నాయకులు పాతకొట్ల నాగరాజు, లంజపల్లి శ్రీను, గుడిపాటి పెద్ద కనకయ్య, మొలుగూరి వెంకటేశ్వర్లు, గోపయ్య, జిల్లేపల్లి సైదులు, రామారావు, నరేష్, రాంబాబు పాల్గొన్నారు.

# అధిక ధరలను నియంత్రించడంలో విఫలం




**ప్రజాపక్షం/సూర్యాపేట:** దేశ వ్యాప్తంగా రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల అధిక ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. బుధవారం కేంద్ర కమిటీ పిలుపుతో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాణిజ్యభవన్ సెంటర్‌లో నిత్యవసర వస్తువుల ధరలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరలు పెరగడంతో సామాన్య ప్రజలపై భారం పడుతుందన్నారు. దీంతో మహిళలకు సరైన పోషక ఆహారా పదార్థాలు తీసుకోకపోవడంతో రక్తహీనతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 16 రకాల వస్తువులను పంపిణీ చేయాలన్నారు. దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు మేకనబోయిన సైదమ్మ, పిండిగా నాగమణి, చిత్రం భద్రమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేంద్ర కమిటీ పిలుపుతో ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 43 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జగత్ సింగ్ దలేవాల్ ఆరోగ్యం రోజు రోజుకు క్షీణించిపోతున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. ఆయనకు ఏమైన జరిగితే కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ అధ్యక్ష, కార్యదర్శులు పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, నాయకులు కనకరావు, కె సైదులు, పి కిరణ్, రవి, నగేష్, పుల్లూరి సింహాద్రి, భరత్, అశోక్ రెడ్డి, ప్రవీణ్, పెద్ద సాంబయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శోభాయాత్ర....

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని అతిపురాతన భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అత్యంత వైభవంగా జరిగే శోభాయాత్ర ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జరిగింది. బుధవారం వందల సంవత్సరాల నుండి దేవాలయంలో ఉన్న తొమ్మిది రకాల ఇత్తడి వాహనాలపై దేవతామూర్తులను,అమ్మవార్లను అందంగా అలంకరించి పురవీధులలో విద్యుత్ కాంతుల మధ్య 108 కాగడాలతో ఊరేగించారు. గత 24 రోజుల నుండి గోదాదేవి చేసిన ధనుర్మాసవ్రతానికి పులకించిన స్వామి తన పరివారంతో శోభాయాత్రగా విచ్చేసిన అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. శోభాయాత్ర వాహన శ్రేణికి ముందుగా విశ్వక్సేనుడు పల్లకిలోను బయలుదేరారు. తదుపరి చిన్న,పెద్ద గరుడ వాహనాలపై సీతారామచంద్రస్వామి,వేణుగోపాలస్వామి,కల్ప వృక్ష వాహనంపై గోదాదేవి,హనుమంత వాహనంపై శిఖర పేరుమాళ్ళు,అశ్వ వాహనంపై నమ్మాళ్వార్లు,చిలుక వాహనంపై పెరియాళ్వార్ల దేవతామూర్తులను పట్టు వస్త్రాలు,పూలమాలలతో అలంకరించి ఊరేగించారు. చివరగా రోమరోమాన రామనామాన్ని నిలుపుకున్న హనుమంతుడు గజ వాహనంపై శోభాయాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి,స్థానాచార్యులు,అర్చకులు వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.







# మాదిగల శ్మశాన వాటికను అక్రమించారని ఆరోపణ

**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని పాలవరం గ్రామంలో సర్వే నెంబర్ 233లో గల ప్రభుత్వ భూమిని ఎస్సీ మాదిగలు శ్మశాన వాటిక 86 సంవత్సరాలుగా ఏర్పాటు చేసుకుని అక్కడే ఖననం చేస్తున్నారని, దహన సంస్కారాలకు తీసుకపోయే మధ్యలో వ్యవసాయానికి పోయే పంట కాలువ అడ్డుగా ఉండటం వల్ల ఆ కాలువలో మృతదేహాలు పడిన దాఖలాలు ఉన్నాయని, ఇలా ఇబ్బందికరంగా ఉండటంతో పెద్ద మనుషుల సమక్షంలో శ్మశాన వాటికను వేరే చోటకు మార్చారు. అదే అదునుగా చూసుకొని కొంతమంది రాజకీయ పలుకుబడితో అక్రమ తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేస్తున్నారని, ఇదేమిటని అడిగితే మాదిగలపై అక్రమ కేసులు పెడుతున్నారని గ్రామానికి చెందిన మాదిగలు ఆరోపించారు. ఈ విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు వచ్చి 233 సర్వేగల భూమిని మాదిగల శ్మశాన వాటికను సర్వే చేసి పంచనామా చేశారు. హద్దురాళ్లు పాతి వెళ్లిపోయారు. వెంటనే కబ్జాదారులు పాతిన హద్దు రాళ్లను తొలగించి వ్యవసాయం చేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా కబ్జా చేసిన భూమిని పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పట్టణం, పరిసర ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చే ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటోలో పరిమితికి మించకుండా ప్రయాణికులను ఎక్కించవద్దని, గమన్య స్థానాలకు సురక్షితంగా తీసుకుపోవాలన్నారు. జాతీయ రహదారిపై వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఆటో నడిపే సమయంలో ఇతర వాహనదారులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి ఆటో డ్రైవర్ పూర్తి స్థాయిలో కాగితాలు, లైసెన్స్, నెంబర్ ప్లేట్, డ్రస్సు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పాస్టర్ సక్రాం నాయక్ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/సూర్యాపేట(చివ్వెంల):** నిత్యం యేసుక్రిస్తు బోధనలను ప్రజలకు అందించి శాంతి సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న పాస్టర్ సక్రాం నాయక్ మృతి బాధాకరమని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని పాండ్యనాయక్ తండాలో సక్రాం నాయక్ పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సమాజం గొప్ప దైవజనులను కోల్పోయిందన్నారు. నివాళులర్పించిన వారిలో మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, పాస్టర్లు ధరావత్ లాకు రేణుక నాయక్, జలగం జేమ్స్, బొక్క ఏలీయ రాజు, యల్లు ప్రభాకర్, క్రిస్టోఫర్, సుధాకర్ నాయక్, మార్క్, ముత్తయి, మోతిలాల్, లింగ పాల్గొన్నారు.





## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఆదిత్య విద్యార్థి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇటీవల నల్లగొండ జిల్లాలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని సహస్రరెడ్డి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన పాఠశాలలో విద్యార్థిని సహస్రరెడ్డిని మెడల్‌తో సత్కరించి అభినందించారు. తమ పాఠశాలలోని విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి మహోత్సవానికి సబ్ కలెక్టర్‌కు ఆహ్వాన పత్రం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 10న పట్టణంలోని గీతామందిర్ రుక్మిణి సమేత సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవానికి హాజరు కావాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు ఆలయ కమిటీ అధ్యక్షుడు బండారు కుశలయ్య బుధవారం ఆహ్వాన పత్రికను అందచేశారు. కార్యక్రమంలో యాదగిరి, ప్రసాద్ ఉన్నారు.

## ధనుర్మాస వేడుకల్లో మంగళశాసన పాశురం పూజలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ధనుర్మాస వేడుకల్లో రైల్వే కాలనీ శ్రీసాయిదత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో బుధవారం మంగళశాసన పాశురం వేడుకలు నిర్వహించారు. మహిళలు హారతులతో తరలివచ్చి ఆలయ పరిసరాల్లో దీపాలు వెలిగించి పూజలు చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, శ్రీనివాస్‌బాబు, విక్రమ్, పద్మ, భవాని, కల్యాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కెఆర్.విజ్జుకు ఘన నివాళి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేరళ రాష్ట్ర ఆర్టీసీ ఏఐటీయూసీ నాయుకలు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు కేఆర్.విజ్జు మృతి పట్ల దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వల్లంపట్ల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయిద్‌లు విజ్జు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 5 నుంచి 7వరకు హైద్రాబాద్‌లో అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి 2వ జాతీయ మహాసభలు జరుగుతున్న సందర్భంలో కేరళ రాష్ట్రానికి చెందిన కామ్రేడ్ కేఆర్.విజ్జు మహాసభలో గుండెపోటు రాగా ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో మృతిచెందాడన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన విజ్జు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు ఎస్‌కె.రహీం, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పాల్వాయి సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై వినూత్న ప్రదర్శన చేస్తున్న ప్రకృతి ప్రేమికుడు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నేడు ప్రపంచంలో జరుగుతున్న అన్ని ప్రకృతి వైపరిత్యాలు అడవులను విధ్వంసం చేయడం వల్ల, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అబివృద్ధి పేరిట అడవులను విచక్షణ రహితంగా నరికివేయడం వల్లనేనని పట్టణంలోని నందిపాడుకు చెందిన రావుల శ్రీనివాస్ అనే ప్రకృతి ప్రేమికుడు బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో మొక్కల పెంపకంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. తాను ఐదు సంవత్సరాల కాలం నుంచిత తన నివాసంలో నర్సరీ ఏర్పాటు చేసి అనేక రకాల మొక్కలను పెంచుతూ పరిరక్షిస్తున్నానని తెలిపారు. ప్రకృతిని పరిరక్షించాలని ఆయన చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి వారిని గుర్తించి ప్రభుత్వ స్వచ్ఛంద అడవుల అభివృద్ధి కోసం నియామక ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నారు.

# అభివృద్ధి ప్రధాతలకు పాలాభిషేకం



**ప్రజాపక్షం/చిట్యాలః** తమ గ్రామాల అభివృద్ధికి పాల్పడుతున్నందుకు కృతజతగా నాయకులకు బుధవారం పాలాభిషేకం చేసిన సంఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల, ఎలికట్టె గ్రామంలో జరిగింది. ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు. ఉరుమడ్ల నుండి చినకాపర్తికి, ఎలికట్టెకు బిటి రోడ్డు, ఉరుమడ్ల గ్రామంలోని ఊర చెరువు, పటేల్ కుంట మరమ్మత్తుల కోసం రూ. 6.5 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు గాను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంల సంయుక్త చిత్రపటాలకు ఆయా గ్రామాలలో పాలాభిషేకం చేసి కృతజ్ఞతను చాటారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, నాయకులు నాగార్జున యాదగిరి, పల్లపు బుద్ధుడు, కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, గుత్తా యాదగిరిరెడ్డి, కొండకింది వెంకట్‌రెడ్డి, యాదగిరి రెడ్డి, పోలగోని స్వామి, పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, ఉయ్యాల నరేష్, పాకాల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్స్ అందజేసిన 'విపంచి'



**ప్రజాపక్షం/చిట్యాలః** గురుకుల పాఠశాలలలో ఐదవ తరగతి ప్రవేశానికి జరిగే పోటీ పరీక్షలలో పాల్గొనే పలు పాఠశాలల విద్యార్థులకు విపంచి ఫౌండేషన్ వారు బుధవారం కావల్సిన స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి, ఏపూరు, బోయగుబ్బ గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నత చదువులను ఉచితంగా అభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలతో కూడిన గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటు చేసిందని, ఉచిత భోజనం, వసతి, విద్య, మౌళిక వసతులను కల్పించే ఈ పాఠశాలల్లో విద్యార్థులను చదివించేందుకు తల్లిదండ్రులు సన్నద్ధం కావాలని సూచించారు. పేదరికాన్ని జయించి ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు కృషి చేయాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండ్రాంపల్లి కాంప్లెంక్స్ హెడ్‌మాష్టర్ ఎ వెంకట్‌రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గరిశె అంజయ్య, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు కూరెళ్ళ నర్సింహ్మాచారి, వెల్లంకి లక్ష్మణాచారి, వి కృష్ణ, బొడిగె ఓం నమశ్శివాయ, గోపగోని శ్రీనివాస్, అనురాధ, శాంతి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి బుధవారం మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి, దోనియాల అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ ఏవిధంగా నడుస్తున్నదని పరిశీలించారు. పిల్లల చేత అభినయ గీతాలు విని అభినందించారు. స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలించి, మెను ప్రకారం పిల్లలకు మధ్యాహ్నం భోజనం వడ్డించాలని టీచర్లకు సూచించారు. పిల్లల చేత వర్క్ బుక్, డ్రాయింగ్, కలర్స్ వేయించాలని సూచించారు. ఆమె వెంట సిడిపివో ఉదయ, ఏసిడిపివో సరళ, సూపర్‌వైజర్ మంజుల తదితరులు ఉన్నారు.





## వృత్తి నిబద్ధతతో సంఘాలు పనిచేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** వృత్తి నిబద్ధతతో ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతికి కృషి చేయాలని మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వర్‌రావు కోరారు. బుధవారం ఆయన స్థానిక జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర 2025 కాలమానిని ఆ సంఘం ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరణ చేశారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపియూఎస్ జిల్లా అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, మండల శాఖ అధ్యక్షుడు కొమిరే సైదులు, కార్యదర్శి బద్దెల అంజయ్య, సంఘం సభ్యులు సరస్వతి, శోభారాణి, వసుందర, ఆంజనేయులు, శ్రీధర్, వరలక్ష్మి , జ్యోతి, మానస, పరమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, గీతాంజలి పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని ఎంపియూపిఎస్ బండకొత్తపల్లి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఫిల్డ్ ట్రిప్‌లో భాగంగా జనగామ జిల్లాలోని ప్రమసధనం అనాధ వృద్ధాశ్రమాన్ని సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం వృద్ధులతో విద్యార్థులు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరంగం నరసయ్య, ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీధర్, ఆశ్రమ నిర్వాహకులు బ్రహ్మాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో సత్తా చాటిన సుద్దాల జెడ్‌పి విద్యార్థులు



**ప్రజాపక్షం/గుండాల**; ఆలేరులో డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రాంచంద్రారెడ్డి స్మారక క్రీడలలో భాగంగా బుధవారం వాలీబాల్ విభాగంలో జరిగిన పోటీలలో సుద్దాల జెడ్పి విద్యార్థులు బాలికలు మొదటి బహుమతిని కైవసం చేసుకోగా, బాలురు ద్వితియ స్థానంలో నిలిచారు. సందర్భంగా మండల ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పిఈటి అమరేందర్ కు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య పాల్గొని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ గొంగిడి సునిత, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో బిజెపి రాస్తారోకో



**ప్రజాపక్షం/చిట్యాలః** హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేసి నాయకులను గాయపర్చడాన్ని నిరసిస్తూ నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో బుధవారం బిజెపి నాయకులు రాస్తారోకో నిర్వహించారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్‌సి మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షులు పొట్లపల్లి నర్సింహ్మాగౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా సిబ్బంది హాజరు పట్టికను, ఫార్మసీ, ల్యాబ్ రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల ఆరోగ్య సేవలను సమీక్షించారు. హాస్పిటల్‌కు వచ్చిన పేషంట్స్‌తో సంభాషించారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తుల మందుల నిల్వలను పరీక్షించి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రసిద్ధ్, డాక్టర్ ఉమామహేశ్వరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది రోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ పరామర్శ



**ప్రజాపక్షం/మోటకొండూరు** :మోటకొండూర్ మండలం తెర్యాలలో చామల రాంరెడ్డి ఆకస్మిక మరణం అత్యంత బాధాకరం అని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన బుధవారం ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందిన రాంరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి వాలీబాల్ టోర్నమెంట్ స్పాన్సర్ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ఎన్‌పిఎల్ సీజన్ 2 వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈనెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి బహుమతి 20,016, రెండవ బహుమతి 15,016, మూడవ బహుమతి 5,016, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ 2,016 అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లారి బిక్షం, ఆర్గనైజర్లు సోమనబోయిన చంద్రశేఖర్, రాచకొండ గిరిబాబు, చిలువేరు శంకర్, కొప్పు రామకృష్ణ, శ్రీను, సండా శ్రీకాంత్, చిలువేరు మహిపాల్ పాల్గొన్నారు.



## కేసులకు కెటిఆర్ భయపడే వ్యక్తి కాదు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:**ఈడి, ఏసిబిలు పోటీలు పడి కేసులు పెడుతున్నారని కెటిఆర్ కేసులకు భయపడే వ్యక్తి కాదని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణం లోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెటిఆర్ పై పెట్టిన కెసు ఫాల్స్ కెసు అన్నారు.దాంట్లో పస లేదని కుట్రపూరితంగా కేసు పెట్టారని ఆరోపించారు ,ఇది రివెంజ్ కేస్ ల ఉందని ముమ్మాటికీ రాజకీయ కక్ష్య సాధింపు కేస్ అన్నారు.కోర్టు విచారణ చేసుకోండి అని చెప్తే కాంగ్రెస్ పార్టీ మంత్రులు,అనుకూల మీడియా కెటిఆర్ దోషి అని కోర్టు చెప్పింది అని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు .రాష్ట్రంలో మోసపు పాల న డైవర్షన్ పాలన నడుస్తుందని.రైతు భరోసాలో 15 వేలు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ పై వెల్లువెత్తిన ఆగ్రహాన్ని పక్కదారి పట్టేలా కేటీఆర్ పై కేస్ లు పెడుతున్నారనిన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎ రాష్ట్ర నాయకులు,వెనిగండ్ల పిఎసిఎస్ చైర్మన్ కె.వి.రామారావు,నల్లగొండ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్స్ రంజిత్,జమల్ ఖాద్రి,మండల అధ్యక్షులు యాదయ్య గౌడ్,బొమ్మరబోయిన నాగార్జున,చల్లా కోటేష్ యాదవ్,కట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రానికి చెందిన కొంపెల్లి విజయనందనంకు మంజూరైన రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుడికి పంపిణి చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దిన్, నాయకులు ఆకవరపు మధుబాబు, గోదాసు పృధ్వీ రాజ్, వనం చంద్రశేఖర్, మొహమ్మద్ రేహాన్, అక్రమ్, అమర్, ఆముద లక్ష్మ ణ్, మహబూబ్అలీ మీర్జా, ఖదీర్, అనంతకుమార్, ప్రసాద్, రిజ్వాన్, కేశవ్‌దాస్, విజయ్, లవణ సాయి, అజార్, సురేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేత మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మంజూరై రూ.60వేల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం స్వామి భార్య సుశీలమ్మకు కాంగ్రెస్ యువ నాయకుడు బత్తుల నవీన్ అందచేశారు. కార్యక్రమంలో రాచకొండ అనంతచారి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, కృష్ణ, దాసరి మల్లేశం, బత్తిని నరేష్ పాల్గొన్నారు.



## డాక్టరేట్ మరింత బాధ్యత పెంచింది



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండలంలోని రాపాక గ్రామానికి చెందిన గత 25 సంవత్సరాల నుండి సమాజ సేవలో ఉన్న తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం మరింత బాధ్యత పెంచిందని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (టిఎస్ఎవైఎస్) రాష్ట్ర అధ్యక్షుడు చిప్పలపల్లి అవిలయ్య అన్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని అబిడ్స్ గన్ ఫౌండ్రీ వద్ద ఉన్న సూర్య లోక్ సింప్లెక్స్‌లో డేస్ప్రింగ్ తియోలాజికల్ యూనివర్సిటీ చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఎంవి ప్రసాద్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (టిఎస్ఎవైఎస్) రాష్ట్ర అధ్యక్షుడు చిప్పలపల్లి అవిలయ్య మాట్లాడుతూ గాడ్ సన్ హోలీ స్పిరిట్ మినిస్ట్రీస్, గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడమీ అనుబంధమైన డేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యూఎస్ఏ, గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ న్యూయార్క్ యూఎస్ఏ గ్రాడ్యుయేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి గాను సా మాజిక సేవలో సమాజ సేవలు అందిస్తున్న తనకు హైదరాబాద్ లోని అబిడ్స్ గన్ఫౌండ్రీ వద్ద ఉన్న సూర్య లోక్ కాంప్లెక్స్ లో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారని తెలిపారు. నేషనల్ కన్స్యూమర్ రైట్స్ అడ్వైసరీ బోర్డు చైర్మన్ డాక్టర్ పి.అబ్దుల్ రహిమన్, సిని నటుడు డాక్టర్ బాల్ రెడ్డి పృధ్వి రాజ్, తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్రె సత్య నారాయణ, పుష్పలత పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ జిల్లా సమీక్షా సమావేశం

**ప్రజాపక్షం/భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు భూషి మహేష్ మాదిగ అధ్యక్షతన జిల్లా సమీక్ష సమావేశం జిల్లా కేంద్రం లోని రహదారి బంగ్లాలో నిర్వహించారు. ఈ సమావేశానికి కోర్ కమిటీ సభ్యులు, జిల్లా ఇన్చార్జ్ కూరెళ్ళ రమేష్ మాదిగ మాట్లాడుతూ నాయకత్వంలో జనవరి 19న హైదరాబాదులో జరిగే మాదిగల మహా గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామము నుండి అధిక సంఖ్యలో మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేసి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని , దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం ఏ ఉద్యోగ ఉపాధి పథకాలను వర్గీకరణ జరిగిన తరువాత మాత్రమే జనాభా నిష్పత్తి ప్రకారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, బాలుముల పరుశ రాములు, జిల్లా కార్యదర్శి ఇటిక్యాల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వెల్మజాల యాదయ్య, జిల్లా కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ కొంపెల్లి వెంకట్, జిల్లా కార్యదర్శి బొట్ల అనిల్, కార్యవర్గ





## క్రీడలతో శారీరక మానసికోల్లాసం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 4 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక ప్రయోజనాలు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతోపాటు శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయని మాట్లాడారు. యువత విద్యతోపాటు క్రీడలపై మక్కువ చూపి తమలో ఉన్న ప్రతిభను కన బరచాలని అన్నారు.క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులను ఎసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ స్పాన్సర్లు ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగ స్వామి, సిఐ రాములు, మాజీ ఎంపీపీలు బుజ్జి నాయక్, గుప్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ సర్పంచులు దోనూరు జయపాల్ రెడ్డి, నోముల మాధవరెడ్డి, కరెంటోత్ బిక్షపతి నాయక్, కోన్ రెడ్డి నరసింహ, నిర్వాహకులు ఉప్పల నాగరాజు, కొండ శ్రీకాంత్, కొండ నవీన్, పెద్దగోని రాజు పాల్గొన్నారు.

## ఆత్మకూర్(యం)లో పర్యటించనున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య పాల్గొననున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకూ రూ.1 కోటి 75 లక్షల నిధులతో డబుల్ రోడ్డు, సెంటర్ లైటింగ్ నిర్మాణానికి శంకుస్థాపన, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 12 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని,వీర్ల చెరువు దగ్గర చేపట్టే జల హారం పాల్గొంటారని తెలిపారు.ఆత్మకూర్ కోరటికల్ మధ్యల బిక్కెరు వాగుపై నిర్మించిన చెక్ డ్యాం వద్ద ప్రత్యేక పూజలు, శిలాఫలకం ఆవిష్కరణ చేపడతారని ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, రైతులు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పిటిసి నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేష్,ఓబిసి మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ నోముల వెంకన్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యానగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/భువనగిరి:** విశ్వ హిందూ పరిషత్ భువనగిరి మాతృ శక్తి విభాగం ఆధ్వర్యంలో స్థానిక విద్యా నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పోట్నక్ రాఘవేందర్ మాట్లాడుతూ మహిళా విభాగాన్ని మాతృ శక్తి విభాగం అని పిలుచుకోవడంలో ఉన్న ఔనత్యాన్ని వివరించారు. హిందూ సమాజం స్త్రీని శక్తి స్వరూపంగా చూస్తుంది అని ఇదే ప్రపంపంచంలో అరుదు అని తెలిపారు. జిల్లా మాతృ శక్తి ప్రముఖ్ శ్రీమతి బొక్క అరుణ జ్యోతి మాట్లాడుతూ జిల్లాలో మహిళా సత్సంగాలు ప్రారంభించామని అన్ని బస్తిలలో మహిళలు సత్సంగాల్లో పాల్గొని మన సంస్కృతిని కాపాడాలని పిలుపునిచ్చారు. విజేతలకు బహుమతులు ఇచ్చి సత్కరించారు. జిల్లా మాతృశక్తి సేవా ప్రముఖ్ శ్రీమతి దోగిపర్తి శ్రీదేవి, నాగమణి, శోభారాణి, సంధ్య, గంగా లలితా, చామ రవీందర్, సహాదేవ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోని పల్లెపాడు గ్రామంలో పందుల స్వామి తండ్రి పందుల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి కారణంగా 50 కేజీల బియ్యాన్ని రేహశ్రీ ఫౌండేషన్ ద్వారా కొత్తపల్లి గోవర్ధన్ అందజేశారు.



## ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్‌గా సర్టిఫికెట్

**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం సికింద్రాబాద్‌లోని హోటల్ మీ నేరువ గ్రౌండ్ ఇంపాక్ట్ ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులకు ఇంపాక్ట్ ఇంటర్‌నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వర్‌రావు, ప్రెసిడెంట్ శ్రీనివాస్‌సోను చేతుల మీదుగా చందంపేట మండలం గాగిళ్ళపురం గ్రామానికి చెందిన దాశరధి రాంబాబుకు ఉత్తమ మోటివేషనల్ స్పికర్ ట్రైనర్‌గా సర్టిఫికేట్, ప్రశంసా పత్రం అందకున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## ఎఐవైఎఫ్ డిండి మండల కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/డిండి:** అఖిల భారత యువజన సమాఖ్య డిండి మండల కమిటిని బుధవారం ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్‌ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎలిమినేటి నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్కపల్లి మహేష్‌కుమార్, కోశాధికారిగా నాయక్ మధుకర్‌లను ఎన్నుకున్నారు. నవీన్ మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో సిపిఐ శాఖతో పాటు యువజన సమాఖ్య గ్రామశాఖలను ఏర్పాటు చేసి కమ్యూనిస్టు పార్టీ నిర్వ హించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న యువ జన వ్యతిరేక విధానాలను తిప్పికొట్టెందుకు యు వత ను ఐక్యం చేసి ఆందోళనలు నిర్వహించాలని సూచిం చారు.

## ఒక్కరోజు శిక్ష ఖరారు

**ప్రజాపక్షం/డిండి:** ఇటీవల ముగ్గురు ఆకతాయిలు ఈనెల 3వ తేదిన మండలంలోని కందుకూరు గ్రామంలో మధ్యం సేవించి గ్రామానికి చెందిన వ్యక్తిపై అకారణంగా దాడికి యత్నించి న్యూసెన్స్ చేసిన కోక అశోక్, బర్పటి జోసెఫ్, ఇరగడిండ్ల శివాజీలపై డిండి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బుధవారం దేవరకొండ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా ముగ్గురు ఆకతాయిలకు ఒక్క రోజు కమ్యూనిటి సర్వీస్ శిక్షలో భాగంగా కోర్టు ఆవరణ శుభ్రం చేయాల్సిందిగా మేజిస్ట్రేట్ పొట్ట చెన్నయ్య ఆదేశించారు. కాగా ముగ్గురు ఆకతాయిలు ఒక్క రోజు శిక్షలో భాగంగా కోర్టు ఆవరణలో పనిచేసినట్లు డిండి ఎస్ఐ బి. రాజు తెలిపారు.



## రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/మునగాల:** రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని గణపవరం క్రాస్‌రోడ్డు, అండర్‌పాస్ వద్ద రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఆయన వాహనదారులకు అవగాహన కల్పించారు. అతివేగం ప్రమాదకరమని, హెల్మెంట్ లేకుండా వాహనాలు నడపరాదని, పరిమితికి మించి లోడ్ వేయడం వల్ల ప్రమాదమని, అది చట్టరిత్య నేరమన్నారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, రాంగ్‌రూట్ ప్రయాణం చేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొట్టే ప్రమాదం




ఉందని అన్నారు. వాహనాలు జాగ్రత్తగా నడిపి క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్‌దీన్‌దయాల్, సిపిఎం నాయకులు దేవరం వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను మార్చాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మార్చిలో జరగనున్న నల్లగొండ, ఖమ్మ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటికే ప్రకటించిన పీఆర్‌టీయూ అభ్యర్థి పింగలి శ్రీపాల్‌రెడ్డి, యుటీఎఫ్ నుంచి నర్సిరెడ్డి, టీపీఆర్‌టీయూ నుంచి హర్షవర్ధన్‌రెడ్డిల అభ్యర్థిత్వాలను మార్చాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హెచ్చరించారు. బుధవారం ఆయన స్తానికంగా మాట్లాడుతూ సంఘాలు అగ్రవర్ణాల అభ్యర్థులనే నియమించడం తగదన్నారు. అసమానతలు లేని సమాజం కోసం పనిచేయాల్సిన ఉపాధ్యాయ సంఘాలు ఒకే వర్గానికి జై కొట్టడం బాధాకరమన్నారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన ఉపాధ్యాయులు ఉండగా అగ్రవర్ణాల వారికి టికెట్ కేటాయించడమేంటన్నారు. ఇప్పటికైనా ఆయా సంఘాల వారు బీసీ అభ్యర్ధిని పోటీల్లో నిలిపాలన్నారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, నాయకులు గుండెబోయిన నాగేశ్వర్‌రావు యాదవ్, ఊరిబండి శ్రీనివాస్, దొనేటి శేఖర్, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుతండాకు వేసే రోడ్డును సామ్య తండాకు కలపాలి

**ప్రజాపక్షం/ వేములపల్లి:** జగ్గు తండా వయా లెఫ్ట్ కెనాల్ మీదుగా నిర్మిస్తున్న బీటీ రోడ్డును అరకిలో మీటర్ దూరంలో ఉన్న సామ్య తండకు కలపాలని ఆ తండా మహిళలు రోడ్డు పై నిలబడి ధర్నా చేశారు ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్నిధుల ద్వారా జగ్గు తండా వరకు నిర్మిస్తున్న రోడ్డును అర కిలోమీటర్ దూరంలో ఉన్న సామ్య తండాకు కలపాలని ఈ గ్రామ వాసులు కూడా వ్యవసాయ పనులకు మార్కెట్ కోసం పట్టణాలకు మండల కేంద్రానికి వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉందని జగ్గు తండాకు వేసే రోడ్డు నిర్మాణన్ని సామ్య తండాకు కలిపి రాకపోకలకు సౌకర్యం కల్పించాలని. శాసనసభ్యులు బి ఎల్ ఆర్ నిరసన రూపంలో తెలి



యజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దొండవారిగూడెం ఉమ్మడి గ్రామపంచాయతీ సర్పంచ్ చిరుమళ చంద్రకళ బిక్షం, వేములపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తంగెళ్ల సత్తిరెడ్డి, ఎలకాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఓకు వినతి

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండల పరిధిలోని పాఠశాలలో విధులకు హాజరుకాకుండా బయట రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నటువంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మహ్మద్ సౌభాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం ఎంఈవో కార్యాలయంలో వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు ఉపాధ్యాయులు హాజరుకాకుండా వ్యక్తిగత పనులు చేసుకుంటూ నెల నెల జీతాలు పొందుతూ విద్యార్థులకు పాఠాలు బోధించకుండా విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని అన్నారు. తక్షణమే విధులకు హాజరుకాకుండా దందాలు చేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరారు.






## నేడు డిండికి ఎంపి రఘువీర్‌రెడ్డి, ఎంఎల్ఎ బాలునాయక్ రాక

**ప్రజాపక్షం/డిండి:** దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండల కేంద్రంలో గురువారం ఉదయం అంగడి బజార్ లో సెంట్రల్ లైటింగ్‌తో కూడిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్‌లు హాజరుకానున్నట్లు డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు పంపిణి, స్త్రీనిధి, మత్స్య శాఖల ద్వారా సబ్సిడితో ఏర్పాటు చేసిన సంచార చాపల విక్రయ వాహన పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారనితెలిపారు. ఎంపి, ఎంఎల్ఏల మండల పర్యటన విజయవంతానికి మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## సమరశీల పోరాటాలు

**ప్రజాపక్షం/చండూరుః** ప్రజా సమస్యలపై సమరశీల పోరాటలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిదిలోని నెర్మటలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ఈ నెల 25నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, లక్ష్మ మ్మ , పర్వతాలు , జహంగీర్ ,నారపాక శంకర్ , నర్సింహ్మా, లింగమ్మ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్యపై దాడిని ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం పొగిళ్ళ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి వెంకటయ్య నాంపల్లి మండలంలో తన బంధువుకు సంబంధించిన పొలంలో గొర్రెలను మేపుతుండగా అదే గ్రామానికి చెందిన నర్సిరెడ్డి అనే వ్యక్తి అకారణంగా వెంకటయ్యపై కర్రలతో దాడిచేయడంతో బాధితుడు వెంకటయ్యకు చేయ్యి విరిగి తీవ్ర గాయాలు కావడంతో వెంకటయ్య కుటుంబ సభ్యులు జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్‌కు సమాచారం ఇవ్వడంతో తక్షణమే హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ వెంకటయ్యను అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇవ్వడంతో పాటు దాడి చేసిన నర్సిరెడ్డిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు జంగిటి నర్సింహాయాదవ్, వెంకటేశ్వర్లు, చందంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లయ్య, సంజీవ్, మాజీ సర్పంచ్ వెంటయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసిన దళిత నాయకులు



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండకు నూతనంగా వచ్చిన అడిషనల్ ఎస్పి పి.మౌనిక (ఐపిఎస్)ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని దళితులపై వివక్షత, దళితులపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయని, ఈ మధ్య కాలంలో దళిత యువకులు ఎక్కువగా దాడులకు గురవుతున్నారని ఏఎస్పి దృష్టికి తీసుకువెళ్ళారు. సానుకూలంగా స్పందించిన ఏఎస్పి మౌనిక మాట్లాడుతూ త్వరలోనే వాటిపై నిఘా ఉంచి చర్యలు చేపడతామని తెలిపారు. సినియర్ దళిత నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ, చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు, దేవరకొండ అధ్యక్షులు ఉదయ్, ప్రశాంత్, విజయ్, సైదులు, నాగేంద్ర, అశోక్ ఉన్నారు.

## ఎంపి చామలకు ఘన స్వాగతం

**ప్రజాపక్షం/యాదాద్రి :** కుటుంబ సభ్యులతో కలిసి ఆస్ట్రేలియా పర్యటన కోసం వెళ్లిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి మెల్బోర్న్ ఎయిర్ పోర్ట్‌లో ఎన్ఆర్ఐలు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో చామల అరవింద్ రెడ్డి, మారం విజయ్ రెడ్డి, మనీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# బిజెపి కార్యాలయంపై దాడి హేయమైన చర్య



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ మిర్యాలగూడలో బీజేపీ నాయకులు బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సాధినేని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ బీజేపీ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య అని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు బీజేపీ కార్యాలయంపై గాని, కార్యకర్తలపై గాని దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, కనపర్తి సత్యప్రసాద్, బంటు సైదులు, ఎడ్ల రమేష్, సజ్జల నాగిరెడ్డి, కొండేటి సరిత, పురుషోత్తం రెడ్డి, చలమల్ల సీతారాంరెడ్డి, రాజశేఖర్‌నాయక్, జవ్వాజి సత్యనారాయణ, వెంకటరమణ, బంటు గిరి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మేడి నవీన్, గుండ్లపల్లి శ్రీకాంత్, హరిప్రసాద్, రాజిరెడ్డి తదితరులు పాల్గొనానరు.



**ప్రజాపక్షం/ పెద్ద అడిశర్లపల్లి:** తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడిని మండల అధ్యక్షులు మలిగిరెడ్డి వెంకట్ రెడ్డి ఖండించారు. ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గాగ్యరంటీలహామీలు అమలు చేయడం చేతకాక. ప్రజల పక్షాన నిలబడి మాట్లాడుతున్నటువంటి బిజెపి నాయకుల పై కిరాయి గుండాలచే పార్టీ ఆఫీస్ పై చేసిన దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేసి డైవర్స్ పాలిటిక్స్‌స్తూ కాలం గడుపుతన్న కాంగ్రెస్ పార్టీని వదిలేదే



లేదు అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతాం మా సమన్వయని పరీక్షిస్తే తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.సమావేశంలో జిల్లా అధికార ప్రతినిది పోతెం కరుణాకర్,మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల శ్రీరాములు,గుండాల శ్రీను, నీరూటి రమేష్. తది



తరులు పాల్గొన్నారు. జరిగింది

**ప్రజాపక్షం/వేములపల్లి:** బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ మూకలు చేసిన దాడి పట్ల బిజెపి మండల అధ్యక్షుడు చిర్ర సామమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు, బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి కార్యాలయం పై రాళ్లు కోడిగుడ్లు తో దాడి చేసిన కాంగ్రెస్ మూకల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరి పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు పందిరి భాగ్యమ్మ, సీనియర్ నాయకులు కర్ర దామోదర్ రెడ్డి, సభ్యులు జవాజి సత్యనారాయణ, శ్రీరామోజు రవి, తోట మధు శ్రీ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** రాష్ట్ర బిజెపి కార్యాలయంపై కొందరూ కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని పలువురు బిజెపి నాయకులు అన్నారు. కాంగ్రెస్ నాయకులు బిజెపి కార్యాలయం ,బిజెపి నాయకులపై దాడికి నిరసనగా బుదవారం చండూరు మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బిజెపి,బిజెవైఎం నాయకులు నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కాంగ్రేస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం ,జిల్లా అధికార ప్రతినిధి నకిరెకంటి లింగస్వామి గౌడ్ , బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, భూతరాజు శ్రీహరి, బొబ్బల శివ , పడసనబోయిన శ్రీను, రావిరాల శ్రీను, పేర్ల గణేష్, సామ వెంకట్‌రెడ్డి, జెట్టి యాదయ్య, సోమ శంకర్ , దోటి శివ , కటకం నరేష్ , ఇరిగి శివ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ బిజెపి స్టేట్ ఆఫీస్ పైన కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శిలు ఆకుల చంద్రమౌళి, జిల్లా భానుచందర్, గజం సంతోష్ గౌడ్, పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు మందుజు నరేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బోడబుచ్చిబాబు, సీనియర్ నాయకులు బెలిదే అశోక్, మిట్ట వీరేష్, ఆలేటి కర్ణ, వాల్మీకి అజయ్, పలుగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# చదువు కోసం చేసే సేవ శాశ్వతం






## లక్ష్య సాధనకు విద్యార్థులు క్రమ పద్దతిన కృషి చేయాలి

## లాప్‌టాప్స్, సైకిళ్లు పంపిణీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సమాజంలో నలుగురికి ఉపయోగపడే పనులు, చదువు కోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం సహరా మినిస్టరీ, తానా ఫౌండేషన్ సహకారంతో డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాలుగు లక్షల విలువ చేసే ఎనిమిది లాప్‌టాప్‌లు, నాలుగు సైకిళ్లు, దివ్యాంగులకు ఎలక్ట్రానిక్ ట్రై సైకిళ్లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రఘునాథపాలెం కెజిబివి విద్యార్థులకు అవసరమైన రూ. 20వేలతో సమకూర్చిన సైన్స్ ల్యాబ్ పరికరాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా విద్యార్థుల శ్రేయస్సు గురించి ఆలోచించి వసతులు కల్పించడం సంతోషకరమన్నారు. ఖమ్మం అంటే సేవకు ప్రతిరూపంగా దాతలు ముందుకు వస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. సమాజంలో మనం చేసే సేవ శాశ్వతంగా గుర్తుంటుందన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదగడంతో పాటు ఇతరులకు సాయం చేసే ఆలోచనతో ఉండాలని మన గ్రామాలను, జిల్లాను బాగు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు క్రమ పద్దతిలో కృషి చేయాలన్నారు. సహరా మినిస్ట్రీస్ అధ్యక్షులు లాల్‌బహదూర్ శాస్త్రి మాట్లాడుతూ విదేశాల్లో సేవలు అందిస్తున్న సంస్థలు స్థానికంగా తమ సంస్థ కలిసి పనిచేయడం ఈ ప్రాంత విద్యార్థులకు కలిసి వచ్చే అంశమన్నారు. దాతలు అందించే సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ పౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, కొంగర పురుషోత్తం, మునుకుంట్ల సుబ్బారావు, మానసిక శిక్షకులు రాణాప్రతాప్, నున్నా కృష్ణప్రియ, తుళ్లూరి నిర్మల, దొడ్డపనేని కృష్ణారావు, వాసిరెడ్డి అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటిక పనులు పరిశీలన

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ పట్టణంలోని దర్గా సమీపంలోని మైనార్టీల స్మశాన వాటిక పనులను ప్రజా ప్రతినిధులు, మైనార్టీ నాయకులతో కలిసి బుధవారం దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ రహత్ అలి, వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు యూనుస్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు హరికృష్ణ, మైనార్టీ నాయకులు, సంతోష్, బాబురాం పాల్గొన్నారు.

## అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దు



**ప్రజాపక్షం/చింతలపాలెం:** వాహనదారులు అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ఆటోడ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పార్కింగ్‌లేని చోట వాహనాలు నిలపరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/ పెద్ద అడిశర్లపల్లి:** పిఏ పల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి తబిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాప నాయక్,రంగయ్య గౌడ్,నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, హన్మ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,సంతోష్ రెడ్డి,అంజి రెడ్డి, సైది రెడ్డి,వెంకట్ నర్సింహా రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిలోడు ట్రాక్టర్ పల్టీ

**ప్రజాపక్షం /మునుగోడు:** మండల కేంద్రంలో చిట్యాల రోడ్డు మూలమలుపు వద్ద పత్తిలోడుతో వెళుతున్న ట్రాక్టర్ ప్రమాదవశాస్తు బుధవారం పల్టీ కొట్టింది. చండూరు మండలం గొల్లగూడెం నుండి చిట్యాల మండలం ఉరుమడ్లలోని పత్తి మిల్‌లో పత్తిని విక్రయించేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని కలగలేదు ఈ బ్రిడ్జి దగ్గర సరైన సూచిక బోర్డులు లేక నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటుందని సంబంధిత శాఖ అధికారులు సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

